ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 013.04.2026 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ స్థాయిలో అన్ని వర్గాల అభిప్రాయలు తెలుసుకుని, పార్లమెంటు లో చర్చించాక అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

2. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో నిజం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

3. రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్య పరిచేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

4. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు.

**CM TWEET TO PM**

లోక్‌సభ సీట్ల పెంపు విషయంలో ఏకాభిప్రాయం అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలన్నారు. 2027 జనగణనకు ముందే అసమగ్ర డేటా ఆధారంగా డీలిమిటేషన్ ను చేయడం సరికాదన్నారు. 2011 జనాభా

ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని, అలా చేస్తే దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

బైట్ ... రేవంత్ రెడ్డి

దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆర్థిక తోడ్పాడును అందిస్తుండగా, ఉత్తరాది రాష్ట్రాలు రాజకీయంగా బలాన్ని చేకూరుస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్ అని పేర్కొన్నారు. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

బైట్ ... రేవంత్ రెడ్డి

డెస్క్

**KISHAN REDDY REACTION**

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. తాము దక్షిణాది నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడి రాష్ట్రాలకు అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే డీలిమిటేషన్ ప్రక్రియ ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మొత్తం పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు రెండు సంవత్సరాల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక అంశాలను రాజకీయం చేయవద్దని ఆయన ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

(DESK)

**SITHAKKA – KCR**

బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావుకు మంత్రి ధనసరి సీతక్క లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు అంశంపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో నిరాధర

ఆరోపణలు చేసి తన ప్రతిష్ఠను దెబ్బతీశారని నోటీసులో పేర్కొన్నారు. ఈ దుష్ప్రచారానికి కేసీఆర్‌దే బాధ్యత వహించాలని అన్నారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

(DESK)

**RENUKA CHOUDARI**

ఆంధ్రప్రదేశ్ లో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎటపాక, పురుషోత్తపట్నం, పిచుకలపాడు, కన్నాయిగూడెం, గుండాల పంచాయతీలను ఏపీలో కలవడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఖమ్మం జిల్లా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి పునరేకీకరణ- విస్తృత స్థాయి అఖిలపక్ష సమావేశంలో రేణుకా చౌదరి మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ లో విలీనమైన గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే తెలంగాణలో కలపాలన్నారు. సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**(PTC B K)**

**TET NOTIFICATION**

టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 9 నుంచి హాల్‌టికెట్లు జారీ కానున్నాయి. జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్ష నిర్వహించి, జులై 28 నుంచి 31 మధ్య ఫలితాలు విడుదల కానున్నాయి.

(DESK)

**PONNAMG – ARRIVE ALIVE**

అరైవ్ అలైవ్ పోస్టర్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నేటి నుంచి 18వ తేదీ వరకు రోడ్ సేఫ్టీ కోసం పోలీస్, రవాణా శాఖ అరైవ్ - అలైవ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు

ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యపరిచేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆర్టీసీ అంశాల పై మంత్రి స్పందిస్తూ... విలీనం అంశం కమిటీ పరిశీలనలో ఉందన్నారు. సమ్మె విషయంలో సిబ్బందికి సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

(DESK)

**BJP RAMACHANDER RAO**

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఖానాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర పథకాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావలసి ఉందని రామచందర్ రావు చెప్పారు.

బైట్... రామచందర్ రావు

PTC, NIRMAL

**KISHAN REDDY -MINES**

గనుల రంగంలో ఆత్మనిర్భరత దిశగా ముందుకెళ్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గనుల వేలంలో పరిశ్రమలు పూర్తిస్థాయిలో పాల్గొంటున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 46 గనులకు వేలం నిర్వహిస్తోందని, ఏడో విడతలో 19 గనుల వేలం నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశంలో తొలిసారి ఖనిజ అన్వేషణ లైసెన్స్ అందిస్తున్నామని చెప్పారు. రికార్డు స్థాయిలో ఏడాదిలో 225 మైనింగ్ బ్లాక్ ల వేలం జరిగిందని వెల్లడించారు.

బైట్.. కిషన్ రెడ్డి

PTC HYD

**ARRIVE ALIVE - ALL DIST,S**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. అరైవ్ అలైవ్ ప్రమాదాల నివారణపై

ఈనెల 18 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాల్లో రవాణా, పోలీస్ అధికారులు అరైవ్ అలైవ్ పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంగారెడ్డి, మంచిర్యాల, మెదక్, నాగర్ కర్నూల్, నల్లగొండ, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం లో జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరెంటెండెంట్లు పోస్టర్లను ఆవిష్కరించి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. తీసుకుంటున్నామన్నారు.

**( PTC,S)**

**HAJ – SHABBEER ALI**

హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం కామారెడ్డి జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ శిక్షణ, వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామన్నారు. హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఈ శిక్షణ శిబిరం దోహదపడుతుందన్నారు.

**PTC, KAMAREDDY**

**HARISH RAO –SANGAREDDY**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని జల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంట మొత్తాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కోటా సాకుతో శనగలు, మక్కలు, జొన్నల కొనుగోళ్లు నిలిపివేశారని, దీంతో పంట దళారుల పాలవుతోందని

హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు యాసంగి బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పిటిసి, సంగారెడ్డి

**ASIFABAD**

ఆసిఫాబాద్ జిల్లాలో నీతి అయోగ్ లో భాగంగా సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభావ అధికారి రజత్ సైనీ, జిల్లా కలెక్టర్ కె.హరితతో కలిసి పర్యటించారు. జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిశీలించారు.

**(PTC)**

**TEMPERATURE**

రానున్న మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాత్రత్తలు పాటించాలని సూచించింది. ఈరోజు నిజామాబాద్, ఆదిలాబాద్ లో అత్యధికంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట భద్రాచలం, హన్మకొండ, రామగుండంలో 39 డిగ్రీలు, హైదరాబాద్, మహబూబ్ నగర్,కరీంనగర్ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**(DESK)**